

# ఎల్లో సింగం
YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి



సంపుటి: 1 | సంచిక: 203 | పేజీలు 11 | వేల 4/- | శుక్రవారం 25 జూలై 2025


# పెట్టుబడుల గమ్యస్థానంగా ఏపి

## సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయాలు






*సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం సచివాలయంలో 27వ ఇ-క్యాబినెట్ సమావేశం జరిగింది. రాష్ట్ర అభివృద్ధికి దారితీసే 45 కీలక అంశాలపై రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఐటీ, పరిశ్రమలు, ఇంధనం, పట్టణాభివృద్ధి, పర్యాటక, విద్య, వ్యవసాయం వంటి అనేక రంగాల్లో రూ.80,000 కోట్లకు పైగా పెట్టుబడులు, లక్షలాది ఉద్యోగాలు కల్పించే ప్రతిపాదనలతో రాష్ట్రానికి దీర్ఘకాలిక ప్రగతి దిశగా బలమైన అడుగులు వేసింది.*

- ఎలక్ట్రానిక్స్ పాలసీ 4.0కి క్యాబినెట్ ఆమోదం
- రూ.80 వేల కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్
- 1.5 లక్షల ఉద్యోగాలకు అవకాశం
- సింగపూర్‌తో సంబంధాల పునరుద్ధరణ ప్రయత్నం
- అమరావతిలో క్వాంటమ్ కంప్యూటర్ నవంబరులో ప్రారంభం
- నీటి పన్నుపై వడ్డీ మాఫీకి నిర్ణయం
- తిరుపతి ఘటనపై అధికారులపై చర్యలు
- ఎల్ఆర్ఎస్, సీఆర్డీఏ భూకేటాయింపుల్లో పారదర్శకత
- మంత్రిమండలి నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి

## రూ.1,500 కోట్లతో రాష్ట్ర రహదారుల పునరుద్ధరణ

- రూ.1,000 కోట్లతో 2,000 కి.మీ. కొత్త రోడ్ల నిర్మాణం
- రూ.500 కోట్లతో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు
- 15 రోజుల్లో రహదారుల స్థితిగతులపై పూర్తి నివేదిక
- ప్రతి 50 కి.మీ.కి సీసీ కెమెరాలు
- ట్రాఫిక్ మానిటరింగ్‌లో పెద్ద అడుగు
- నాణ్యతకు ఆధునిక టెక్నాలజీ వినియోగం
- పీపీపీ మోడల్‌లో 10,000 కి.మీ. హైవేలు అభివృద్ధి
- ఫేజ్ ఏ, బీ, సీ కింద మూడు దశల్లో నిర్మాణం
- ఆన్‌లైన్ ట్రాకింగ్, కాంట్రాక్టర్ డేటా పారదర్శకతకు మార్గం



- వర్షాకాలంలోనూ పనులు కొనసాగించాలి: సీఎం
- రహదారులు భవనాల శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం

## అమరావతి క్వాంటం వ్యాలీలో క్యూపీఐఏఐ భాగస్వామ్యం

- సీఎం చంద్రబాబుతో ఆ సంస్థ వ్యవస్థాపకులు నాగేంద్ర నాగరాజన్ భేటీ
- 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుకు ముందడుగు
- విద్య, వ్యవసాయం, వైద్యం రంగాల్లో వినియోగ దిశగా ప్రణాళిక
- 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటుపై సీఎం ఆహ్వానం

## దేశంలోనే అత్యుత్తమంగా మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు!



- టాప్-20 జ్యుయలరీ సంస్థల యూనిట్లు స్థాపించేలా చర్యలు
- ప్రతిఏటా 4వేలమందికి శిక్షణ ఇచ్చేలా కార్యాచరణ
- అధికారులతో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ సమీక్ష




# పెట్టుబడుల గమ్యస్థానంగా ఏపీ

### - సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయాలు

- ఎలక్ట్రానిక్స్ పాలసీ 4.0కి క్యాబినెట్ ఆమోదం
- రూ.80 వేల కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్
- 1.5 లక్షల ఉద్యోగాలకు అవకాశం
- సింగపూర్‌తో సంబంధాల పునరుద్ధరణ ప్రయత్నం
- నవంబరులో అమరావతిలో క్వాంటమ్ కంప్యూటర్ ప్రారంభం
- నీటి పన్నుపై వడ్డీ మాఫీకి నిర్ణయం
- తిరుపతి ఘటనపై అధికారులపై చర్యలు
- ఎల్ఆర్ఎస్, సీఆర్‌డీఏ భూకేటాయింపుల్లో పారదర్శకత
- మంత్రిమండలి నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి



**అమరావతి, జూలై 24 (ఎల్లో సింగం):** పెట్టుబడులకు గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం పాలసీలను రూపొందిస్తోందని సమాచార మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో అపారంగా పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికను రూపొందించిందన్నారు. ఇందులో భాగంగానే గురువారం జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఏపీ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ 4.0కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీని ద్వారా పరిశ్రమలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనుంచి ప్రోత్సాహకాలు లభిస్తాయని వివరించారు.
సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి అధ్యక్షతన గురువారం మంత్రిమండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వెల్లడించారు. "ఎలక్ట్రానిక్స్ తయారీ పాలసీ ద్వారా యూపీ, గుజరాత్, తమిళనాడు రాష్ట్రాలు లబ్ధిపొందాయి. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా.. ఏపీలో ప్రత్యేకమైన పాలసీ లేకపోవడంతో పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రాని పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో దాదాపు 150 బిలియన్ డాలర్ల వ్యాపారమే లక్ష్యంగా ప్రభుత్వం కొత్త విధానాన్ని రూపొందించింది. పెట్టుబడులు పెట్టేందుకు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలూ ఆసక్తి చూపుతున్నాయి. విశాఖలో ఐటీ సేవల కోసం పలు కంపెనీల నుంచి ప్రతిపాదనలు ఇచ్చాయి. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ)కి వచ్చిన ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది" అని మంత్రి కొలుసు వివరించారు. విశాఖలో సిపి సంస్థ రూ.16,466 కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటు చేయనుందని, మధురవాడలో ఆ సంస్థకు 3.6 ఎకరాలు ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసిందని మంత్రి పార్థసారథి వెల్లడించారు. కూటమి ప్రభుత్వం లక్ష్యాలను ప్రతిబింబించేలా గురువారంనాటి కేబినెట్ సమావేశం జరగిందని మంత్రి వివరించారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని అంటూనే.. అదే కేబినెట్ సమావేశంలో ప్రస్ఫుటమైందన్నారు. నిర్థిష్టమైన ఆలోచన, విజన్‌తో రాష్ట్ర భవిష్యత్తుకు పటిష్టమైన పునాధులు వేయాలనే లక్ష్యంతో ఈ-క్యాబినెట్ భేటీ జరిగిందన్నారు. ఈ కేబినెట్ సమావేశంలోనే దాదాపు రూ.80 వేల కోట్లు పెట్టుబడులకు సంబంధించిన ప్రతిపాదనలకు మంత్రిమండలి ఆమోద ముద్ర లభించిందన్నారు. ఈ నిర్ణయంతో 1.5 లక్షలమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశలు లభించనున్నట్టు మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో పెట్టుబడిదారులు అందరికీ అంతిమ గమ్యస్థానం ఆంధ్రప్రదేశ్ అయ్యేలా విధానాలు చేపట్టామని, అందుకనుగుణంగా వచ్చిన పెట్టుబడుల ప్రతిపాదనలకు మంత్రిమండలి సుదీర్ఘంగా చర్చించి ఆమోదించిందని మంత్రి కొలుసు వెల్లడించారు.
ఇదిలావుంటే -మంత్రి మండలి సమావేశంలో పలు కీలకాంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు సుదీర్ఘంగా చర్చించారు. ఏపీలో మొత్తం రూ.80వేల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటన్నింటినీ గ్రౌండ్ చేయించిన పక్షంలో లక్షమందికి ఉద్యోగాలు వస్తాయని సీఎం చంద్రబాబు మంత్రిమండలికి వెల్లడించారు. మంత్రిమండలి ఆమోదించిన సంస్థల వెంటబడి మరీ గ్రౌండ్ చేయించాలని మంత్రులకు సూచించారు. ఐటీ, రెన్యువబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్, డ్రోన్, ఆటోమొబైల్స్ రంగాల్లో ఈ పరిశ్రమలు వస్తున్నాయని ముఖ్యమంత్రి వివరించారు. త్వరలో ఇల్లులేని నిరుపేదలకు గ్రామాల్లో మూడుసెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇచ్చే కార్యక్రమం వెంటనే చేపట్టాలని.. ఈ విషయంపై అందరూ దృష్టి సారించాలని మంత్రులకు మార్గనిర్దేశం చేశారు. క్వాంటమ్ వ్యాలీ మాదిరిగా గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలోనూ అందరికంటే ముందుండాలని.. దీనివల్ల రాష్ట్రానికి ఎక్కువ ప్రయోజనం కలుగుతుందన్నారు.
సింగపూర్‌తో సంబంధాలపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయినప్పుడు మనం చూపించిన చొరవతో సింగపూర్ ప్రభుత్వం ముందుకొచ్చి సహాయం చేసిందని గుర్తు చేశారు.
గతంలో అమరావతి రాజధానిలో స్టార్టప్ ఏరియా అభివృద్ధికి సింగపూర్ కన్సార్టియం ముందుకు వచ్చిందని.. కానీ ప్రభుత్వం మారిన తర్వాత ఆ కంపెనీ నిర్వాహకులను అప్పటి సీఎం జగన్ వెళ్లగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కంపెనీ నిర్వాహకులపై జగన్ ప్రభుత్వం అవినీతి ముద్ర వేసిందని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. సింగపూర్ కన్సార్టియం నిర్వాహకులపై కేసు పెట్టేందుకూ ప్రయత్నం చేశారని.. దీంతో వాళ్లు ఏపీపై పూర్తిగా అసంతృప్తి వ్యక్తం చేశారన్నారు. సింగపూర్‌తో సంబంధాలు అన్నింటిని కూడా జగన్ చెడగొట్టారని.. అందుకనే వాళ్లతో మళ్లీ మన సంబంధాలను పునరుద్ధరించుకోవాలని చంద్రబాబు సూచించారు. సింగపూర్ కన్సార్టియం నిర్వాహకులు సీడ్ క్యాపిటల్ వినా ఏ ప్రాజెక్ట్ అయినా చేపడతామని అంటున్నారని సీఎం చంద్రబాబు మంత్రులకు స్పష్టం చేశారు.
2024నుంచి 2025 సంవత్సరానికి నీటి పన్నుపై వడ్డీని పూర్తిగా రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే తిరుపతి తొక్కిసలాటపై జస్టిస్ సత్యనారాయణ మూర్తి ఇచ్చిన కమిషన్ నివేదికపైనా కేబినెట్ చర్చించింది. ఇరువురు అధికారులపై చర్యలు తీసుకోవాలని మంత్రిమండలి ఆదేశాలు జారీ చేసింది. గో సంరక్షణ అధికారి, మరో డీఎస్పీపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కేబినెట్ ఆదేశించింది. కాగా, అప్పటి తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడుకి క్లీన్ చిట్ ఇచ్చింది ఏకసభ్య కమిషన్. తిరుపతిలో భవనాల క్రమబద్ధీకరణ విషయంలో మరోసారి చర్చించి నిర్ణయం తీసుకోవాలని, అలాగే తిరుపతిలో స్పష్టమైన చట్టం తేవాలని కేబినెట్ భావించింది. ఈసారి క్రమబద్ధీకరణ చేసిన తర్వాత చట్టం తీసుకువచ్చి భవిష్యత్‌లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేయకుండా చూడాలని నిర్ణయించింది కేబినెట్.
లిక్కర్ కేసు, వైఎస్సార్సీ నేతలకు కౌంటర్లు, సుపరిపాలనపైనా తొలుత మంత్రివర్గం చర్చించింది. తర్వాత మొత్తం 42 అజెండా అంశాలపై చర్చ కొనసాగింది. ఎల్ఆర్ఎస్‌కు ఆమోదం తెలిపిన కేబినెట్, ఎస్ఐపీబీ ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సీఆర్డీఏ ప్రతిపాదనకు ఆమోదం తెలపడంతోపాటు పలు సంస్థలకు భూకేటాయింపుపైనా కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. నాలా చట్ట సవరణకు సంబంధించి చర్చించి ఆమోదం తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్‌కూ కేబినెట్ ఆమోదం తెలిపింది. నవంబర్‌లో 8 క్వి, బిట్ క్వాంటం కంప్యూటర్ ఆవిష్కరించునున్నట్టు ఈ సందర్భంగా మంత్రిమండలికి సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఈ టెక్నాలజీని దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ఆవిష్కరిస్తున్నట్టు స్పష్టం చేశారు. వ్యవసాయం, నీటి నిర్వహణ, ఆరోగ్య రంగాల్లో విప్లవాత్మక మార్పులకు నాంది వేసిన క్వాంటం మిషన్‌కు సీఎం ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.


## విలేకరులు కావలెను..

"ఎల్లో సింగం" తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్, అన్ని నియోజకవర్గాలకు ఆర్.సి ఇంచార్జ్ లు మరియు అన్ని మండలాలకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను..

చంద్రబాబు.. ఈ పేరు వింటేనే మనకు గుర్తొచ్చేది ఓ విజన్. ఓ నాయకుడిగా దూరదృష్టితో ఎప్పుడూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేలా నిరంతరం పరితపిస్తూ శ్రమిస్తుంటారు. ఆయనో విజనరీ లీడర్. అనుక్షణం కష్టపడే తత్వం ఆయన సొంతం. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లోనూ ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇది కాదనలేని సత్యం. ఏడు పదుల వయస్సులోనూ అలుపెరుగని రాజకీయ నాయకుడు ఆయన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ఆయన నడుస్తున్న బాట అందరికీ మేలుకొలుపు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోనీ కొత్తగా కొలువుతీరిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజలకు అందిస్తున్న పథకాలు ఎప్పటికప్పుడు "ఎల్లో సింగం" దినపత్రిక మీకు అందించబడుతుంది.. రాష్ట్ర ప్రభుత్వానికి మా వంతు బాధ్యతగా రాష్ట్ర మంత్రి మండలి తీసుకునే నిర్ణయాలు, ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి ఆ పథకాలపై వారికి అవగాహన కల్పించి ప్రభుత్వంపై మంచి ఉద్దేశం కలిగించే విధంగా "ఎల్లో సింగం" ముందుకు వెళుతుంది. చంద్రబాబు నాయుడు గారి ఆశయాలు, ఆలోచనలు అనుగుణంగా మన రాష్ట్ర అభివృద్ధి కోసం "ఎల్లో సింగం" తో కలిసి ముందుకు వెళ్లాలనుకునే ఆసక్తి ఉన్న యువతీ, యువకులు మా దినపత్రికలో జాయిన్ అవ్వగలరు...

నిజాలను నిర్భయంగా వెలికితీసి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిలాగా పనిచేసి, జర్నలిజం విలువలను కాపాడుతూ, తెలుగు ప్రజల లోగిళ్లలో, తెలుగు ప్రజల కోసం జర్నలిస్టుల గుండె చప్పుడుగా అమరావతి కేంద్రంగా దిగ్విజయంగా ప్రచురితమవుతున్న "ఎల్లో సింగం" దినపత్రిక కు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు, ఆర్.సి. ఇన్చార్జ్ లు మరియు అన్ని మండలా లకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను.

**మీరు పంపవలసినవి:**

1. బయోడేటా 2. ఆధార్ కార్డ్ 3. పాస్పోర్ట్ ఫోటో
4. గతంలో మీరు పని చేసినచో ఐడి కార్డ్


మీ వివరాలను ఈ క్రింది వాట్సప్ కు పంపగలరు: 99490 93032
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 99490 93032
మీ వివరాలను ఈ క్రింది మెయిల్ కు పంపగలరు..
Email Id: yellowsingamcbn@gmail.com
Website : https://www.yellowsingam.com


## సీఎం చంద్రబాబుని కలిసిన మండలి బుద్ధప్రసాద్

### - తండ్రి శత జయంత్యుత్సవాలకు ప్రత్యేక ఆహ్వానం

**అమరావతి, జూలై 24 (ఎల్లో సింగం):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ గురువారం కలిశారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో సీఎం ఛాంబరులో చంద్రబాబును కలిసి తన తండ్రి, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంత్యుత్సవాలు ఆగస్ట్ 4నుంచి ఏడాదిపాటు నిర్వహించనున్నట్టు తెలిపారు. విజయవాడలో జరిగే శత జయంతి సభకు హాజరవుతానని ముఖ్యమంత్రి చంద్రబాబు బుద్ధప్రసాదుకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఆర్ అండ్ బీ రహదారుల పరిస్థితిని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సీఎం చంద్రబాబుకు వివరించి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.





# రూ.1,500 కోట్లతో రాష్ట్ర రహదారుల పునరుద్ధరణ



- రూ.1,000 కోట్లతో 2,000 కి.మీ. కొత్త రోడ్ల నిర్మాణం
- రూ.500 కోట్లతో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు
- 15 రోజుల్లో రహదారుల స్థితిగతులపై పూర్తి నివేదిక
- ప్రతి 50 కి.మీ.కి సీసీ కెమెరాలు
- ట్రాఫిక్ మానిటరింగ్‌లో పెద్ద అడుగు
- నాణ్యతకు ఆధునిక టెక్నాలజీ వినియోగం
- పీపీపీ మోడల్‌లో 10,000 కి.మీ. హైవేలు అభివృద్ధి
- ఫేజ్ ఏ, బీ, సీ కింద మూడు దశల్లో నిర్మాణం
- ఆన్‌లైన్ ట్రాకింగ్, కాంట్రాక్టర్ డేటా పారదర్శకతకు మార్గం
- వర్షాకాలంలోనూ పనులు కొనసాగించాలి: సీఎం
- రహదారులు భవనాల శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం

**అమరావతి, జూలై 24(ఎల్లో సింగం):** రాష్ట్రంలోని 2,000 కిలోమీటర్ల మేర రాష్ట్ర, జిల్లా రహదారులను రూ.1,000 కోట్లతో కొత్తగా నిర్మించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి అంచనాలు, టెండర్ల ప్రక్రియను వెంటనే మొదలుపెట్టాలని సూచించారు. మరో రూ.500 కోట్లతో రాష్ట్రంలో దెబ్బతిన్న మిగిలిన రహదారుల మరమ్మతులు వర్షాకాలంలోనూ కొనసాగించాలని... వీలున్నంత త్వరగా వీటిని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో ఆర్ అండ్ బీ అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... రాష్ట్రంలోని రహదారుల పరిస్థితిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు రహదారుల నిర్మాణం, మరమ్మతులపై తీవ్ర నిర్లక్ష్యం చూపడంతో అధ్వాన్నంగా తయారయ్యాయని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో ఇంకా ఎన్ని రోడ్లు మరమ్మతులు చేయాలి.. ఏవి కొత్తగా నిర్మించాలి.. నిర్వహణకు ఏ రహదారులు ఇవ్వాలి... అనేదానిపై 15 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని  ముఖ్యమంత్రి నిర్దేశించారు. సంప్రదాయ విధానంలో రోడ్లు నిర్మించడం వల్ల ఆర్థికంగా భారం కావడంతో పాటు, నాణ్యత విషయంలోనూ అనుకున్నంత స్థాయిలో లేవని... అందుకే, రహదారుల నిర్మాణంలో అత్యాధునిక విధానాలను అనుసరించాలని సూచించారు. మరోవైపు ఇప్పటికే రాష్ట్రంలో 20,000 కి.మీ. మేర రహదారులను గుంతలు లేకుండా మరమ్మతులు పూర్తి చేశామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

### జాతీయ ప్రమాణాలతో రాష్ట్ర రహదారులు

'జాతీయ రహదారుల తరహాలో రాష్ట్ర రహదారులు ఉండాలి. ప్రతీ రహదారి నిర్దేశిత ప్రమాణాలతో నిర్మించాలి. వర్షాకాలం ముగిసిన వెంటనే నవంబర్ నుంచి కొత్త రహదారుల నిర్మాణం చేపట్టాలి. ఏ రోడ్డు ఏ కాంట్రాక్టర్ నిర్మించారు, ఎవరు మెయింటైన్ చేస్తున్నారు.. అనే వివరాలు ఆన్‌లైన్‌లో ఉంచాలి. ప్రతీ 50 కి.మీ. చొప్పున అన్ని రహదారులపై సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలోని అన్ని రహదారుల్లో మరమ్మత్తుల నిర్వహణను కాంట్రాక్టర్లకు అప్పగించి.. వర్షాకాలంలో రోడ్లు పాడవ్వకుండా కాపాడుకునేలా చర్యలు తీసుకోవాలి.' అని ముఖ్యమంత్రి అన్నారు.

### పీపీపీ విధానంలో రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు

12,653 కి.మీ పొడవున రాష్ట్ర హైవేలు ఉండగా... ఇందులో 20 కి.మీ. కన్నా పొడవైన రోడ్లను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయడానికి ఆస్కారం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. 20 కి.మీ. కన్నా పొడవైన రాష్ట్ర హైవేలు మొత్తం 260 వరకు ఉన్నాయి. అంటే 10,200 కి.మీ పొడవైన రాష్ట్ర హైవేలను పీపీపీ విధానంలో చేపట్టేందుకు వీలుంది. వీటిలో అత్యధిక రద్దీ ఉన్న 1,332 కి.మీ పొడవైన 18 రహదారులను ఫేజ్ 1, ఏ కింద..., 40 కి.మీ. కన్నా ఎక్కువ పొడవున్న 67 రహదారులు మొత్తం 3,854 కి.మీ మేర ఫేజ్ 1, బీ కింద..., అలాగే, 20 నుంచి 40 కి.మీ. మధ్య ఉన్న 175 రహదారులు మొత్తం 5,039 కి.మీ. ఫేజ్ 2 కింద... అదనంగా 115 కి.మీ పొడవున్న యలమంచిలి-గాజువాక, గాజులమండ్యం-శ్రీసిటీ(సెజ్) రోడ్లు కూడా పీపీపీ విధానంలో నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందించారు. దీనిపై మరింత అధ్యయనం చేసి తుది నివేదిక ఇవ్వాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

# అమరావతి క్వాంటం వ్యాలీలో క్యూపీఐఏఐ భాగస్వామ్యం

## సీఎం చంద్రబాబుతో ఆ సంస్థ వ్యవస్థాపకులు నాగేంద్ర నాగరాజన్ భేటీ

- 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుకు ముందడుగు
- విద్య, వ్యవసాయం, వైద్యం రంగాల్లో వినియోగ దిశగా ప్రణాళిక
- 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటుపై సీఎం ఆహ్వానం



**అమరావతి, జూలై 24(ఎల్లో సింగం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమారవతి క్వాంటం వాలీ లో క్యూపిఐఏఐ భాగస్వామ్యం కానుంది. నేషనల్ క్వాంటం మిషన్‌లో భాగంగా దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ఏర్పాటు చేస్తున్న క్వాంటం వ్యాలీలో క్యూపీఐఏఐ కూడా భాగస్వామ్యం వహించనుంది. దీనిలో అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్  ఏర్పాటుకు క్యూపిఐఏఐ సంస్థ ముందుకు వచ్చింది. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ సంస్థ వ్యవస్థాపకులు నాగేంద్ర నాగరాజన్‌తో చర్చించారు. ప్రజల ప్రయోజనాల కోసం ఉపకరించే ఆవిష్కరణలు, అలాగే, విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సిఎం అన్నారు. దీనితో పాటు అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి క్యూపిఐఏఐను కోరారు. తద్వారా విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లు క్వాంటం అల్గారిథంలు, అప్లికేషన్‌లను రూపొందించుకునేందుకు అవకాశం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు.

వివిధ రంగాల్లో క్వాంటం కంప్యూటింగ్ సేవలు రాష్ట్రంలో వివిధ పంటల సాగులో కచ్చితత్వం, తెగుళ్లకు సంబంధించిన అంశాలను అంచనా వేసేందుకు క్వాంటం కంప్యూటింగ్ ఉపకరించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. అదే సమయంలో వ్యవసాయ ఉత్పత్తి పెరిగేలా సూచనలు, సలహాలను సకాలంలో ఇవ్వటం ద్వారా రైతుల ఆదాయాలను మెరుగుపడేందుకు ఈ సాంకేతికత దోహద పడాలని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో నీటి వనరులను సమర్ధంగా నిర్వహించేందుకు వీలుగా క్వాంటం టెక్నాలజీని వాడాలన్నారు. వ్యాధుల నిర్ధారణ, మెడికల్ లాజిస్టిక్స్ తదితర అంశాల్లోనూ క్వాంటం సిమ్యులేషన్‌ను సమర్ధంగా వినియోగించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. యువతకు నైపుణ్యాలను కల్పించే అంశంలోనూ క్వాంటం టెక్నాలజీ సహకారాన్ని తీసుకునేలా ప్రభుత్వం యోచన చేస్తోంది. క్వాంటం లాంటి ఆధునిక సాంకేతికత ద్వారా సామాన్య ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితుల్ని మెరుగు పర్చేలా ప్రభుత్వం కార్యాచరణ చేస్తోంది. విద్య, పరిశోధన,  ఇన్నోవేషన్ రంగాల్లో డీప్ టెక్ ద్వారా సమాజానికి విస్తృత ప్రయోజనాలు కల్పించటమే లక్ష్యంగా క్యూపిఐఏఐ, నేషనల్ క్వాంటం మిషన్, అమరావతి క్వాంటం వ్యాలీ పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు  స్పష్టం చేశారు.

# దేశంలోనే అత్యుత్తమంగా మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు!

- టాప్-20 జ్యుయలరీ సంస్థల యూనిట్లు స్థాపించేలా చర్యలు
- ప్రతిఏటా 4వేలమందికి శిక్షణ ఇచ్చేలా కార్యాచరణ
- అధికారులతో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ సమీక్ష



**అమరావతి, జూలై 24(ఎల్లో సింగం):**
దేశంలో అత్యుత్తమ మోడల్ లో మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు ఏర్పాటుపై అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... మంగళగిరిలో ఏర్పాటు చేయబోతున్న జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కుతో పాటు కేంద్ర ప్రభుత్వ సహకారంతో కామన్ ఫెసిలిటీ సెంటర్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందులో ఆభరణాల తయారీలో ప్రపంచస్థాయి శిక్షణ అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దేశంలో టాప్ 20 ఆభరణాల తయారీసంస్థలు మంగళగిరి పార్కులో తయారీ యూనిట్లు, రిటైల్ షాపులు స్థాపించేలా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఉడిపిలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ జెమ్స్ అండ్ జ్యుయలరీ (ఐఐజిజె) పనితీరును అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. దీనిపై స్కిల్ డెవలప్ మెంట్ సిఇఓ గణేష్ కుమార్ స్పందిస్తూ త్వరలో ఏర్పాటుచేసే కామన్ ఫెసిలిటీ సెంటర్ మరియు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా ప్రతిఏటా 4వేలమందికి అధునాతన ఆభరణాల తయారీలో శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. పార్కులో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సిఓఇ), కామన్ ఫెసిలిటీ సెంటర్ (సిఎఫ్ సి), ఇండస్ట్రియల్ జోన్, కమర్షియల్ అండ్ రిటైల్ జోన్, మ్యానుఫాక్చరింగ్ జోన్, రెసిడెన్షియల్ జోన్, ఇన్ ఫ్రా జోన్ అంతర్భాగాలు ఉంటాయని తెలిపారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... మంగళగిరిలో యువతకు నైపుణ్యశిక్షణ అందించే మోడల్ కెరీర్ సెంటర్ (ఎంసిసి)ను కూడా త్వరితగతిన ఏర్పాటు చెయ్యాలని అన్నారు. ఎంసిసి ద్వారా కెరీర్ కోచింగ్, జాబ్ మ్యాచింగ్, స్కిల్ అప్ గ్రేడేషన్, ఎంప్లాయర్ ఎంగేజ్ మెంట్ చేపట్టాలని అన్నారు.

మంగళగిరిలో ఇప్పటివరకు చేపట్టిన 3 జాబ్ ఫెయిర్లకు 1170మంది యువకులు హాజరుకాగా, 453మందికి ఉద్యోగాలు లభించాయని అధికారులు తెలిపారు. దీనిపై లోకేష్ స్పందిస్తూ... ఇకపై ప్రతినెలా జాబ్ ఫెయిర్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, యువతకు నూరుశాతం ఉద్యాగాలు కల్పించే లక్ష్యంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ సిఇఓ గణేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ కె.రఘు, అసోసియేట్ డైరక్టర్ పురుషోత్తమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లో సింగం ఆధ్వర్యంలో

# మత్తుకు గుడ్‌బై.. మానవ సంబంధాలకు హాయ్!




**మంగళగిరి, జూలై 21(ఎల్లో సింగం):**
యువత మత్తు వ్యసనానికి బానిస కాకుండా, ఉన్నత స్థాయికి ఎదగాలని దృఢ సంకల్పంతో ఎల్లో సింగం ఆధ్వర్యంలో "ప్రజానాడి" రూపంలో యువత ఎదుగుదల లక్ష్యంగా డ్రగ్స్ మరియు మానవ సంబంధాలపై పెదవడ్లపూడి నందు వున్నా శ్రీ పాతూరి నాగభూషణం, ఏటీపీఎం జడ్పీ హై స్కూల్‌లో గురువారం విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పటుచేశారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో మత్తు వ్యసనం బారీన పడకుండా మానవ సంబంధాలపై స్పష్టత కల్పించారు.

ఈ కార్యక్రమంలో 'ప్రజానాడి చైతన్యంతో యువతకు జీవిత దిక్సూచి' అని మత్తు పదార్థాల దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. యువత మత్తు వ్యసనంలో చిక్కుకుంటే వారి వ్యక్తిగత, సామాజిక ప్రగతికి పెద్ద ముప్పు అని హెచ్చరించారు. అందువల్ల యువత మత్తుకు దూరంగా ఉండాలని, తమ లక్ష్యాలపై కేంద్రీకరించాలని సూచించారు.

అంతేకాకుండా, మానవ సంబంధాల పట్ల అవగాహన పెంపొందించడమూ ఈ కార్యక్రమంలో ముఖ్యాంశంగా నిలిచింది. "ప్రజానాడి" మంచి మానవ సంబంధాలు జీవితాన్ని సంతోషకరంగా, విజయవంతంగా తీర్చిదిద్దడంలో ఎంత కీలకమో వివరించారు. యువతలో బలమైన సంబంధాలు, అవగాహన కలిగితేనే సమాజంలో మంచి మార్పులు సాధ్యమవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్లో సింగం ఛైర్మన్ వి.సూర్య చౌదరీ, డైరెక్టర్ నవీన్, కెమెరా మ్యాన్ సౌరభ్ కూమార్, ఎస్ కే రాజు కళ బృందం, నవులూరు పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







# ఆడపిల్లల భద్రతపై తల్లిదండ్రులే ముఖ్య పాత్ర పోషించాలి

**- పిల్లల పెంపకంలో ఆడ ,మగ అనే తేడా ఉండకూడదు.**

**- ప్రతి ఒక్కరూ చెడుకు ఎంతో దూరంగా ఉండాలి.**

**-మహిళల భద్రత విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యంత కఠినంగా ఉన్నారు**

**- మహిళల సంక్షేమం భద్రత హక్కులపై నిర్వహించిన జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**








పుట్టపర్తి: ( ఎల్లో సింగం ప్రతినిధి):
ఆడపిల్లలు భద్రత విషయంలో తల్లిదండ్రులే ముఖ్యపాత్ర పోషించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచించారు. మహిళల సంక్షేమం ,భద్రత పై సత్యసాయి జిల్లా మహిళ శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పుట్టపర్తి సాయి ఆరామం లో మహిళలకు ,బాలికలకు నిర్వహించిన జిల్లాస్థాయి అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా చైర్ పర్సన్ రాయపాటి శైలజ , స్థానిక పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,జిల్లా ఎస్పీ రత్నా, ఆర్డీఓ సువర్ణ,ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బ్యానర్లో ఆటోగ్రాఫ్ కార్యక్రమాన్ని చేపట్టారు. మహిళల సంక్షేమం భద్రత హక్కులపై జిల్లా స్థాయిలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, పిల్లల పెంపకంలో మగ , ఆడ అనే తేడా వారిలో రాకుండా ఇద్దరు ఒక్కటే సమానం అనే భావన పిల్లల్లో కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే అన్నారు. బాలికలపై మీరు ఆడ వారు అని పురుషుల కంటే తక్కువగా ఉండాలని అనే విషయాలను పదేపదే ప్రస్తావిస్తూ వారి స్థాయిని తగ్గించే ప్రయత్నం చేయవద్దని హితవు పలికారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని గుర్తు చేశారు అందుకు ఉదాహరణగా రాజకీయ రంగంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ స్పీకర్ మీరా కుమారి రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ , అంతరిక్ష యానంలో కల్పనా చావ్లా సునీత విలియమ్స్, క్రీడారంగంలో స్మృతి మందాన, మిథాలీ , దీప్తి, వంటి వారు పురుషుల కంటే ధీటుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. మన పిల్లలకు మంచి అలవాట్లు నేర్పించాలని ఎంతో క్రమశిక్షణతో మెలిగే విధంగా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు.సమా జంలో జరుగు తున్న పరిస్థితుల కు అనుగుణంగా మన పిల్లలు చెడుకు అలవాటు పడకుండా తగిన జాగ్రత్తలు తీసు కోవాలని తల్లిదం డ్రు లను కోరారు. అంతేకాకుండా మహిళల భద్రతల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు అత్యంత కఠినంగా వ్యవహరించాలని ఇప్పటికే పోలీస్ శాఖకు సూచించినట్లు తెలిపారు. మహిళల హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంద న్నారు. మహిళల హక్కు లు భద్రత కోసం ప్రభుత్వం వివిధ మార్గాల ద్వారా పోలీస్ , ఐసిడి ఎస్, ఇతర శాఖల సమన్వయంతో మహిళలపై నేరా లను అరికట్ట డంలో కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుం టుందని తెలిపా రు. పోలీస్ శాఖ ద్వారా తీసుకొచ్చిన శక్తి యాప్ మరియు పోలీస్ డయల్ నెంబర్ 112 , 1972 వంటి ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి మహిళలు రక్షణ పొందవచ్చని సూచించారు. గంజాయి మత్తు మద్యం వంటి వాటినీ పూర్తిగా నిర్మూలించడంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ విషయంపై పోలీస్ శాఖకు పూర్తిగా స్వేచ్ఛనిచ్చారని ఈ విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరిస్తున్నట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్పష్టం చేశారు. అందుకే రాష్ట్రంలో గంజాయి మత్తు పదార్థాలు బాగా తగ్గాయని గుర్తు చేశారు. గంజాయిలేని ఆంధ్ర ప్రదేశ్ కా మార్చడమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమన్నారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న నేరాల పైన అఘాయిత్యాల పైన ప్రభుత్వం కఠినంగా ఉందని ఎందుకు మహిళల సహకారం ఎంతో అవసరం అన్నారు. ఇలాంటి విషయాల్లో మహిళలు ,బాలికలు కూడా అత్యంత కఠినంగా వ్యవహరించాలని, అందుకు కూటమి ప్రభుత్వం, రాష్ట్ర పోలీసుల సహకారం ప్రజలకు ఉంటుందని సూచించారు.

**రాష్ట్ర మహిళ కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ కామెంట్స్:**

జీవితంలో మహిళలు ఆనందంగా ఉండాలంటే చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ సూచించారు. చెడు వ్యసనాల బారిన పడి ఎంతో మంది మహిళలు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సాధించి వాటిని నిర్మూలించాలని ఉద్దేశంతో క్షేత్రస్థాయి నుంచి మహిళలకు ,బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ శాఖల ద్వారా పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ అనేక మార్పులు తీసుకొచ్చారని పేర్కొన్నారు. సెల్ ఫోన్ వాడకం వల్ల మహిళలు బాలికలు చిన్నారులపై అనేక ఆకృత్యాలు చోటు చేసుకుంటున్నాయని వీటిని క్షేత్రస్థాయిలో కొంత అరికట్టగలిగితే మంచి ప్రయోజనం ఉంటుందని పేర్కొన్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ వాడకం వల్ల మంచి ప్రయోజనాలు ఉన్నప్పటికీ జీవితానికి నష్టం ఎక్కువ జరిగే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ బాగా చదువుకుని ఉన్నత స్థాయిలో సమాజాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేలా బాగా కష్టపడి చదివి సొంత కాళ్లపై నిలబడే స్థాయికి ఎదగాలని విద్యార్థులను కోరారు. సమాజంలో మహిళలపై వేధింపులు ఎక్కువయ్యాయని వీటిని అరికట్టేందుకు ప్రభుత్వం అనేక భద్రత ఏర్పాట్లను చేస్తుందన్నారు. మహిళల విషయంలో చెడుగా ప్రవర్తించే వారిని అత్యంత కఠినంగా శిక్షించేలా పోలీస్ వ్యవస్థ ఆంధ్రప్రదేశ్లో అమలు చేస్తోందని గుర్తు చేశారు. మహిళలపై నేరాలు, గృహింస, పిల్లలపై ఆకృత్యాలు జరుగుతున్న నేపథ్యంలో వీటిని పూర్తిగా అరికట్టడానికి ప్రభుత్వం మహిళల రక్షణ విషయంలో పెద్దపీట వేసిందని పేర్కొన్నారు. ఎందుకు మహిళల్లో తో పాటు ప్రజల సహకారం ఎంతో అవసరమని ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలను సద్వినియం చేసుకోవాలని మహిళలకు సూచించారు.

**జిల్లా ఎస్పీ రత్నా కామెంట్స్**

మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం సూచన మేరకు పోలీస్ శాఖ అనేక చర్యలు తీసుకుంటుందని ఎస్పీ రత్న వెల్లడించారు. శక్తి యాప్ ద్వారా మహిళలకు బాలికలకు ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని ఇప్పటికే 11 వేల మంది మహిళలు శక్తి ఆప్ ను డౌన్ లోడ్ చేసుకున్నారని గుర్తు చేశారు. గంజాయి లేని ఏపీగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచన మేరకు పోలీస్ శాఖ కఠినమైన నిర్ణయాలను తీసుకొని నేరగాళ్ళపై ఉక్కు పాదం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ ,ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీదేవి ,దిశ డి.ఎస్.పి ఆదినారాయణ ఎస్ బి సి ఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, ఐసిడిఎస్ మరియు మహిళలు బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

# ఎమ్మెల్యే నిమ్మకు జయకృష్ణ

సీతంపేట జూలై 24(ఎల్లో సింగం)
భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి అని, అవసరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించండి అని పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరదలు సంభవించే ప్రాంతాలను గుర్తించి, అక్కడ నివసిస్తున్న ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భారీ వరద ప్రవాహ సమయంలో నదులు, కాలువలు, చెరువులు వంటి జలవనరుల వద్దకి వెళ్లకూడదని, వాటిని దాటేందుకు ప్రయత్నించరాదని స్పష్టం చేశారు. అలాగే రహదారులు, కల్వర్టులపై నీరు ప్రవహిస్తున్న చోట్ల అధిక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు కలుషితమయ్యే అవకాశాన్ని నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం కాపాడుతూ, వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రహదారులు, కల్వర్టులపై నీరు ప్రవహిస్తున్న చోట్ల అధిక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు కలుషితమయ్యే అవకాశాన్ని నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం కాపాడుతూ, వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన సూచనలు అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు సిద్ధంగా ఉండాలని తెలిపారు. తాగునీటి సరఫరాలో అంతరాయం రాకుండా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరా నిలిచిన సందర్భంలో ఆసుపత్రుల్లో అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రసవం సమీపించిన గర్భిణీలను ముందుగానే ఆసుపత్రులు లేదా గర్భిణీల వసతి కేంద్రాలకు తరలించాలని సూచించారు.



# తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకున్న

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

తిరుపతి, తిరుమల: ఎల్లో సింగం

కలియుగ వైకుంఠంగా పిలవబడే పవిత్రమైన తిరుమల క్షేత్రంలో గురువారం (జులై 24, 2025) నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె రాష్ట్ర ప్రజల సుఖ సంతోషాల కోసం, రైతాంగం వృద్ధి చెందడం కోసం, రాష్ట్రంలో పరిశ్రమలు, పెట్టుబడులు వృద్ధి చెందాలని, ముఖ్యంగా కూటమి ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంక్షేమ దిశగా శరవేగంగా పురోగమించాలని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని తంగిరాల సౌమ్య ప్రార్థించారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దర్శనం, ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆమె, రాష్ట్ర ప్రజలందరూ శాంతి, ఐశ్వర్యంతో జీవించాలని, రాష్ట్ర ఆర్థికాభివృద్ధి సాధించి, సమస్త రంగాలలో అగ్రగామిగా నిలవాలని స్వామివారి కూటమి



ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంక్షేమ దిశగా శరవేగంగా పురోగమించాలని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని తంగిరాల సౌమ్య ప్రార్థించారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దర్శనం, ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆమె, రాష్ట్ర ప్రజలందరూ శాంతి, ఐశ్వర్యంతో జీవించాలని, రాష్ట్ర ఆర్థికాభివృద్ధి సాధించి, సమస్త రంగాలలో అగ్రగామిగా నిలవాలని స్వామివారి ఆశీస్సులు కోరారు. ఈ దర్శనం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు దైవ ఆశీస్సులు లభించాలనే సదుద్దేశంతో జరిగినట్లు తెలుస్తోంది. తంగిరాల సౌమ్య ఈ దర్శనం, కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న తరుణంలో, ఈ దర్శనం, కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న తరుణంలో, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర పురోగతికి దోహదపడే ఒక ఆధ్యాత్మిక ప్రయత్నంగా భావించవచ్చు.

# కొత్తగూడెం ఏరియాలో డబ్ల్యూ పి ఎస్ జి. ఏ వార్షికోత్సవం

భద్రాద్రి కొత్తగూడెం జులై 24 (ఎల్లో సింగం ప్రతినిధి:

కొత్తగూడెం ఏరియాలోని ఆర్‌సిఓఏ క్లబ్ నందు డబ్ల్యూ పి ఎస్ జి.ఏ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ముఖ్య అతిధిగా విచ్చేసారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమమును నిర్వహించారు, అనంతరం ఈ ఆర్థిక సంవత్సరం 2024-25 లో నిర్వహించిన వివిద ఆటల పోటీల ఆన్యువల్ రిపోర్ట్ (వార్షిక) ను తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం గారు మాట్లాడుతూ%ొ% కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మానసిక ఉల్లసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. కార్మికులలో టీమ్ స్పిరిట్ పెంపొందించడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ టీమ్ స్పిరిట్ తో బొగ్గు ఉత్పత్తి మరియు రక్షణలో కూడా మెరుగుదల ఉందని అన్నారు. సింగరేణిలో అధిక సంఖ్యలో యువ రక్తం ఉందని, క్రీడలపై ఆసక్తి చూపించే విధంగా కార్మికులు క్రీడలు ఆడేలా వెటరన్ క్రీడాకారులు మరియు కొ-ఆర్డినేటర్ లు ప్రోత్సహించాలని సూచించారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని, కొత్తగూడెం ఏరియాకి కంపెనీ లెవెల్ లో అధిక సంఖ్యలో బహుమతులు గెలచి, కోల్ ఇండియాలో కొత్తగూడెం ఏరియా ప్రతిభ కనబరిచినందుకు అభినందించారు. డిపార్ట్మెంటల్ క్రీడలు మరియు ఆటలు పరదర్శకంగా మరియు విజయవంతంగా నిర్వహించినందుకు సంబంధించిన అధికారులకు మరియు డబల్యూపిఎస్%డ%జిఏ టీమ్ సభ్యులను అభినందించారు. అనంతరం కోల్ ఇండియా లో బాడీ బిల్డింగ్ విబాగంలో పాల్గొని గోల్డ్ మెడల్స్ సాధించి మిస్టర్. కోల్ ఇండియాగా ఎంపికైన ఎం. రామకృష్ణ, అసిస్టెంట్ చైన్మెన్, జేవిఆర్ ఓసి. %××% అలాగే ఈ. సుష్మా రాణి, జూనియర్ అసిస్టెంట్, ఎస్టేట్ డిపార్ట్మెంట్ 100 మీటర్స్, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్ పోటీలలో సిల్వర్ మెడల్స్ అలాగే 4%ఞ%100 రిలే పోటీలలో కాంస్య మెడల్ కలిపి మొత్తం 4 మెడల్స్ సాధించినందుకు అలాగే పబ్లిక్ సెక్టార్ నందు అథ్లెటిక్ విబాగంలో పాల్గొనందుకు పి.పవన్ కుమార్ లను శాలువాతో సత్కరించి చెక్కులను అంధించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అదేవిధంగా డెపార్ట్మెంటల్ క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల ప్రధాన కార్యక్రమం జరిగింది. అనంతరం సేవా సభ్యులకు, సాంస్కృతిక




కార్యక్రమాలలో పిల్లలకు మరియు అధికారులకు బహుమతులను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎం గారితో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి యూనియన్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జక్కుల గట్టయ్య, ఐఎన్‌టియూసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, అధికారులు కరీముల్లా, అభిలాష్, ఖలీల్ అహ్మద్, షేక్. షకీల్, స్పోర్ట్స్ కొ ఆర్డినేటర్ జె. రాంబాబు, జనరల్ కెప్టెన్ కె. నాగమోహన్, మరియు స్పోర్ట్స్ మెంబర్స్ సిహెచ్. సాగర్, కె. శ్రీనివాస రెడ్డి, ఎన్.వెంకటేశ్వర్లు, ఏ. మహేశ్ ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా గుర్రం జాషువా, సర్ ఆర్థర్ కాటన్ ల వర్ధంతి



అవనిగడ్డ... జులై ..24..ఎల్లో సింగం న్యూస్

అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నవయుగ కవితా వైతాళికుడు గుర్రం జాషువా, సర్ ఆర్థర్ కాటన్ ల వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.. అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు, బొబ్బా గోవర్ధన్ ల నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో గుర్రం జాషువా, కాటన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సామాజిక అసమానతలపై జాషువా సాగించిన అక్షర పోరాటాన్ని వక్తలు కొనియాడారు.. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కోల్లూరి వెంకటేశ్వరరావు,మండవ బాలవర్ధి,కర్రా సుధాకర్, మెండు లక్ష్మణరావు, మెగావత్తు గోపి, పర్చూరి దుర్గాప్రసాద్, మండలి రామ్మోహన్ రావు, దాసినేని శ్రీనివాసరావు, దాసినేని సాంబయ్య, కటికల బాలాజీ,షేక్ బాబావలి,ఉప్పల ప్రసాద్,నాగిడి రాంబాబు, చెన్ను బాబురావు,నాగిడి వెంకటేశ్వరరావు, బోలెం రామాంజనేయులు, బొర్రా శ్రీరాములు,కమ్మిలి సుబ్రమణ్యం,గోశాల బాలకోటయ్య, బచ్చు రాఘవయ్య, కొక్కిలిగడ్డ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# సాగునీటి రంగానికి కాటన్ సేవలు చిరస్మరణీయం

### -అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

### -ఘనంగా కాటన్ దొర వర్ధంతి



మోపిదేవి: జులై.. 24 ..ఎల్లో సింగం న్యూస్

సాగునీటి రంగానికి సర్ ఆర్థర్ కాటన్ సేవలు చిరస్మరణీయమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం మోపిదేవి వార్పు వద్ద కాటన్ దొర వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఘనంగా నివాళులు అర్పించారు. బ్రిటిష్ సైనికాధికారిగా దేశానికి వచ్చిన కాటన్ నీటి పారుదల ఇంజినీరుగా లక్షల ఎకరాలు సాగులోకి తెచ్చే ప్రాజెక్టులు నిర్మించి రైతులకు మేలు చేశారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, డీసీ చైర్మన్ బండ్రెడ్డి నాగ మల్లికార్జునరావు (చినబాబు), డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, టీసీ అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, ఇరిగేషన్ శాఖ డీఈఈ బీ.బీ.ఎస్ గణపతి, పంచాయతీ రాజ్ శాఖ డీఈఈ పగడాల సురేష్, నాయకులు మండలి శేషు, మండలి రామ్మోహనరావు, మండలి సుధీర్, ముమ్మారెడ్డి సురేష్, మండలి యుగంధర్, నాగిడి రాంబాబు, కోసూరు రామాంజనేయులు, ఏఈఈలు వీ.ఎన్.వీ రామ్ కుమార్, పొన్నూరు రవితేజ, దోవారి విజయ్ కుమార్, తానేటి ప్రసాద్ పాల్గొన్నారు.



# రైతులపాలిట అపర భగీరదుడు సర్ ఆర్థర్ కాటన్

**-సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు "ఆళ్ళ"**

**-విజయవాడలో సర్ ఆర్థర్ కాటన్ 126వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన సాగునీటి సంఘాల రాష్ట్ర నేతలు**




గోదావరి, కృష్ణా డెల్టాల రూపశిల్పి సర్ ఆర్థర్ కాటన్ రైతులపాలిట అపర భగీరథుడని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. ఈరోజు ఉదయం సర్ ఆర్థర్ కాటన్ 126వ వర్ధంతి సందర్భంగా విజయవాడ జలవనరుల శాఖ ఆవరణలో ఉన్న కాటన్ విగ్రహానికి పూలమాలలు వేసి సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ కఠారి కోటేశ్వరరావు తదితరులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ 1852లో కాటన్ ధవళేశ్వరం వద్ద గోదావరి నదిపై ఆనకట్టను నిర్మించి ఆ ప్రాంత ప్రజల హృదయాల్లో అపర భగీరదుడుగా మిక్కిలి ఘనకీర్తిని సంపాదించుకున్నారని, దేశ చరిత్రలో తొలిసారిగా కృష్ణా, గోదావరి డెల్టాల వ్యవస్థను కాలువల ద్వారా ఆయకట్టు, డ్రైనేజి పద్దతిలో నిర్మించి మార్గదర్శకులైనారని అన్నారు. 1840 లోనే కృష్ణానదిపై ఆనకట్ట ప్రతిపాదనలను బ్రిటీష్ ప్రభుత్వానికి పంపించి సిఫారసు చేయటమే కాకుండా ధవళేశ్వరం బ్యారేజ్ పూర్తయిన తరువాత కృష్ణానదిపై ఆనకట్టను నిర్మించారన్నారు. అందుకే గోదావరి కృష్ణా డెల్టా ప్రాంత ప్రజలు దేవాలయాలకు వెళ్ళినపుడు మొదటిగా అన్నం పెట్టినవాడే దేవుడిగా భావించి కాటన్ మహాశయుని స్మరించుకోవటం జరుగుతుందన్నారు. నదుల అనుసంధానం ద్వారానే వరదలను అరికట్టి కొరత ఉన్న నదీపరివాహక ప్రాంత ఆయకట్టు రైతులకు సాగునీరు ఇవ్వవచ్చు అనే సర్ ఆర్థర్ కాటన్ ఇచ్చిన పిలుపును స్ఫూర్తిగా తీసుకుని 2015లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృష్ణా గోదావరి నదులను పట్టిసీమ ద్వారా అనుసంధానం చేసి 2015-2019 వరకు 268 టి.ఎం.సి.లు గోదావరి జలాలను కృష్ణా డెల్టాలోని ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని 13 లక్షల ఎకరాల్లో వరిపంటకు సాగునీరు, చేపల చెరువులు, రొయ్యల చెరువులకు నీరు ఇవ్వటం వల్ల రైతులకు 50వేల కోట్లు ఆదాయం రావటమే కాకుండా భారతదేశ జి.డి.పి.లో కృష్ణాజిల్లా 2వ స్థానంలో నిలిచిందన్నారు. కాటన్ మహాశయుని స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారి సంకల్పం మేరకు పోలవరం-బనకచర్ల అనుసంధాన పథకం త్వరగా పూర్తయి రాయలసీమ కరువు ప్రాంతానికి గోదావరి జలాలు అందాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రతి గడపలో వెల్లువెత్తిన ఆప్యాయత, అనురాగం

## పెన్షన్ తీసుకుంటున్న అవ్వాతాతల కళ్లల్లో ఆనందం

**- వచ్చే స్థానిక ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ స్థానాల అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలి**

**-మాట నిలబెట్టుకున్న చంద్రబాబు సూపర్ 6 హామీలన్నీ అమలుచేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది - ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి**



శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి జూలై 24 :-
"సుపరిపాలన తొలిఅడుగు - ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో భాగంగా గురువారం శృంగవరపుకోట మండలం తలారి గ్రామంలో మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ మరియు అభివృద్ధి పథకాల గురించి వివరిస్తూ అమలు అవుతున్న తీరుపై ఆరాతీస రు తెలుగుదేశం పార్టీ హయాంలోనే తలారి గ్రామంలో అభివృద్ధి జరిగిందని మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న తెలిపారు...గ్రామంలో గల ఎస్సీ కాలనీ ప్రజలందరూ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారికి ఎస్ సి కాలనీలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలో గ్రామంలో రోడ్లన్ని వేపిస్తామన్నారు. అలానే ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి పనులను, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు అలాగే ప్రజల సమస్యలను అడిగి తెలుగుసుకొని సంబంధిత అధికారులకు పరిష్కరించాలని ఆదేశించారు చదువుకునే పిల్లలందరికీ తల్లికి వందనం ఇచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు మాట నిలబెట్టుకున్నారని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆగస్టు 15వ తారీకు నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసి మరో హామీ నిలబెట్టుకొని ఉన్నారని గ్రామంలో మహిళలు, వృద్ధులు, దివ్యాంగుల తో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ పాలన పట్ల, ఎమ్మెల్యే పనితీరు పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు... పెన్షన్లు సమయానికి ఇస్తున్నారని, తల్లికి వందనం ఎంతమంది ఉంటే అంత మందికి ఇచ్చారని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్ర శేఖర్,ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు జీ.ఎస్ నాయుడు,మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి కిలపర్తి హరి మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్న దొరపాలెం గ్రామంలో పారిశుధ్యపనులు, సురక్షిత తాగునీటి పథకం ను పరిరక్షించిన డిపిఓ

శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి జూలై 24 :-
శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలం అప్పన్న దొరపాలెం గ్రామాన్ని గురువారం ఉదయం జిల్లా పంచాయతీరాజ్ అధికారి మల్లికార్జున్ రావు,మరియు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి రమణయ్య,సంయుక్తముగా గ్రామ పంచాయతీ పరిధిలో పారిశు ద్ధ్య నిర్వహణ పనులను అలానే చెత్త నుంచి సంపద కేంద్రాన్ని, సురక్షిత త్రాగునీటి ట్యాంకును, పరిశీలించారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పరిధిలో జరుగుతున్న పారిశుధ్ధ్య పనులు సంతృప్తి కరంగా ఉన్నాయని రానునే వర్షాకాలం సీజన్ ఎటువంటి మురుగునిరు నిల్వ ఉండకుండా తాగునీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు పర్వేక్షించాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి శ్రీదేవి మరియు పంచాయతీ కార్యదర్శి



పాల్గొన్నారు

# పి. సి. పి. ఎన్. డి. టి చట్టం,స్టాప్ డయేరియా పై తల్లులకు, విద్యార్థులు కు అవగాహన డాక్టర్ జులేక బేగం





వాయల్పాడు ఎల్లో సింగం
మండలం లోని చింతపర్తి పి. హెచ్. సి. పరిధిలోని బి. సి. కాలనీ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులు కు మరియు తల్లులకు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం 1994(పి. సి. పి. ఎన్. డి. టి )మరియు స్టాప్ డేఏరియా పై డాక్టర్ జులేఖ బేగం ఆధ్వర్యంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా మహమ్మద్ రఫీ మాట్లాడుచు మన జిల్లా లో లింగ నిష్పత్తి 926ఉందని అనగా 1000మంది బాలురకు 926మంది అమ్మాయిలు ఉన్నారని తెలిపారు. ఆడ పిల్ల ఐన మగ బిడ్డ ఐనా సమానంగా చూడాలని వ్యత్యాసం చూపరాదనీ అన్నారు. అతిసారా వ్యాధి నియంత్రణ లో చేతుల శుభ్రత ప్రాముఖ్యత చాలా ముఖ్యమని అందులోని ఆరు దశలను చేసి చూపించారు. ఓ. ఆర్. ఎస్. ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. మరుగుదొడ్లు లోనే మల విసర్జన చేయాలని, త్రాగునీటిని కాచి చల్లార్చి త్రాగాలని తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సి. హెచ్. ఓ. అరుణ, పర్యవేక్షకులు బహుద్దీన్, భానుబి, సీనియర్ ఏ. ఎన్. ఎమ్. హృదఈశ్వరి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# దోమతెరలను పంపి ణీ చేసిన కారుణ్య సంస్థ




బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం
సమాజానికి నిస్వా ర్థంగా సేవలందించే సంస్థలైన,వ్యక్తులైన ఉన్నత స్థితిలో అం దరి మన్నలను పొం దుతారని బొబ్బిలి ఉపఖజానాధికారి వెంకట పద్మనాభం అన్నారు.గురువారంబొబ్బిలి నియోజకవర్గ పరిధిలో గల రామభద్రపురం మం డల నాయుడువల స గ్రామంలో ఎస్సీ కాలనీ వాసులకు బొబ్బిలి కి చెందిన ప్రముఖ సామాజిక సేవా సంస్థ కారుణ్య ఫౌండేషన్ ఆధ్వర్యం లో సంస్థ చైర్మన్ జె రాజు ఆర్థిక సహాకా రంతో సమకూర్చిన దోమ తెరలను పం పిణీ చేసే కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 30 వేలు విలువచేసే 70 దోమ తెరలను ము ఖ్య అతిథిగా హాజరై న ఎస్టీఓ పద్మనాభం, చైర్మన్ జె సి రాజు చే తుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎస్టీఓ మాట్లాడుతూ సొంతలాభం కొంత మాని పొరుగువానికి తోడు పడవోయ్ అని చెప్పిన గురజాడ వా రి సందేశాన్ని కారుణ్య సంస్థ నిర్వ హిస్తుందన్నారు. ఇటీవలే పేద బాలిక ల విద్యాభివృద్ధికి రూ.30 వేలతో సైకి ళ్లను కారుణ్య సంస్థ చైర్మన్ జె సి రాజు స మకూర్చారని అన్నా రు.వ్యాధులు,రోగాలు ప్రబలే ఈ కాలం లో దోమల వల్ల సం భవించే వ్యాధుల ని యంత్రణకు దోమ తెరలను పంపిణీ చేయటం అభినందనీయమని అన్నారు.వ్యాధులు,రోగాలు ప్రబలే ఈ కాలం లో దోమల వల్ల సం భవించే వ్యాధుల ని యంత్రణకు దోమ తెరలను పంపిణీ చేయటం అభినందనీయమని అన్నారు.అనంతరంజె సి రాజు మాట్లాడు తూ దోమల వల్ల డెంగ్యూ,మలేరియా, బోధకాలు,ఎల్లో ఫీవ ర్ టైఫాయిడ్ తదిత ర ప్రాణాంతక జ్వరా ల బారిన పడి పేద కుటుంబాలు ఆర్థికం గా చితికి పోతున్నా యని అన్నారు. దోమల బారిన పడ కుండా దోమ తెరల ను పంపిణీ చేస్తున్నా మన్నారు.వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాల ని కోరారు.ఈ కార్య క్రమంలో పంచాయ తీ కార్యదర్శి రామ రాజు, ఏ ఎన్ ఎమ్ భవాని,పెద్దలు గురు వులు, పైడితల్లి తది తరులు పాల్గొన్నారు.

# జోరు వాననీ సైతం లెక్క చేయకుండా సుపరిపాలనలో తొలి అడుగు

## రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్

**-శరభవరం దేవారం గ్రామాల్లో ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు**

**-ఇంటింటికి హారతులతో స్వాగతం**

**-సుపరిపాలన లో తొలి అడుగు విజయవంతం**

**-చంద్రబాబు సంక్షేమాన్ని ఇంటింటికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే**

**-పాలకురాలుగా కాకుండా ప్రజల ఇంటి వారిలా కలిసిన ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్**





దేవీపట్నం జూలై 24( ఎల్లో సింగం ప్రతినిధి): రంపచోడవరం నియోజకవర్గం, దేవీపట్నం మండలంలోని శరభవరం, దేవారం గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష విజయభాస్కర్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే శిరీష దేవి ఎన్డీయే కూటమి పార్టీల నాయకులతో పాటు మహిళలు ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఈ ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తూ, కరపత్రాలు పంచడం జరిగింది. రాబోయే కాలంలో ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ..రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించి, అన్ని వర్గాలకు కూటమి ప్రభుత్వం మరింత సుపరిపాలన అందిస్తుందని ప్రజలకు హామీ ఇచ్చారు..అదేవిధంగా తెలుగు దేశం పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలను పరామర్శించడం జరిగింది. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి కుర్ల రాజశేఖర్ రెడ్డి, మరిశెట్ల వెంకటేశ్వరరావు, ముంద్రు మధుసూదన్ రావు, తైలం గంగాధర్ రావు, మాగాపు బాబురావు,గొళ్ళ చంటిబాబు ,కేశవరపు చంద్రకుమార్ (పండు),చవళం శివరా మకృష్ణ, జొన్నల రాంబా బు, జొన్నల శ్రీనివాసు, తుర్రం పెంటన్నదొర, కందికొండ గౌరీశ్వరి,యండ్రా ఆంజనేయులు,కోసు శాంతకుమారి, జోగి వీర వెంకట్రావు, చిక్కాల బూరయ్య,తుర్రం వెంకన్న దొర, సోదే వెంకన్న దొర, కళ్యాణి, కుంజం శివ దొర, కారం రమేష్,పుసం భాగ్యలక్ష్మి,పల్లపాటి నాగేశ్వరరావు, ముంద్రు నాగశ్రీ, అడబాల వీరభద్రరావు, కొమరం రామకృష్ణ, కొత్తపల్లి అన్నారం, దాకారపు సత్యనారాయణ, కీర్తి గంగరాజు, పోతుల శ్రీనివాసు, ముచ్చు బాబురావు,దబ్బా నాని, కొణితుల బాబురావు, బడిగుంట రాజారెడ్డి, పులి బోను నాగరాజు, కొమరం పెద్ద, కారం సీత, సిద్ధ శ్రీనివాసు, కర్రి రాజీవ్, పుట్టపల్లి మల్లేష్, జనసేన నాయకులు చారపు వెంకటరాయుడు, దివిటి ఆంజనేయులు, కొత్తపల్లి సతీష్,మరియు ఎంపీడీవో సాల్మన్ రాజు, దేవీపట్నం ఎస్ఐకే షరీఫ్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## ఘనంగా శ్రీ కోదండ రామస్వామికి పంచామృత అభిషేకం





బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో శ్రీరాముని జన్మ నక్షత్రం పునర్వసు నక్షత్రం సందర్భంగా బాపులపాడు శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ శ్రీశైల మల్లికార్జున స్వామి వారి దేవస్థానం ప్రధాన అర్చక స్వామి శ్రీ బాదంపూడి శ్రీ రామకృష్ణ అరుణ్ కుమార్ గారి పర్యవేక్షణలో స్వామివారికిపంచామృత అభిషే కం, తదనంతరం పుష్పార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. అనంతరం 9 సార్లు మణిద్వీప వర్ణన పారాయణం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కోదండరామ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ కోశాధికారి పరుచూరి సుకన్య మాట్లాడుతూ గత మూడు నెలలుగా స్వామి వారి జన్మ నక్షత్రం రోజున స్వామివారికి పంచామృత అభిషేకం అనంతరం పుష్పార్చన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మే నెలలో హనుమాన్ చాలీసా పారాయణం, జూన్ నెలలో సుందరకాండ పారాయణం నిర్వహించామని గత రాత్రి శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామికి పరమశివుని జన్మ నక్షత్రం ఆరుద్ర నక్షత్రం సందర్భముగా పంచామృత అభిషేకం అన్నాభిషేకం కార్యక్రమం నిర్వహించామని గ్రామంలో రాష్ట్రంలో పాడిపంటలు అభివృద్ధి చెందాలని సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు సుకన్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్చక స్వాములు సామవేదం శ్రీనివాస శర్మ, సామవేదం అరుణ్ ఆలయ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షురాలు పొట్లూరి నాగమల్లేశ్వరి, కమిటీ కార్యవర్గ సభ్యురాలు కొల్లిపర రత్న మాణిక్యం, లింగం జ్యోతి,ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు అట్లూరి రాజశేఖర్, జిల్లా నాయకులు ధనియాల అప్పారావు, రామకృష్ణ, పరుచూరి వెంకటసుబ్బమ్మ, పరుచూరి రాజేశ్వరి, సజ్జా రంగవద్దని, దొడ్డపనేని భారతి లక్ష్మి, లింగినేని జయలక్ష్మి, లింగం దుర్గ, మున్నంగి శివకుమారి, పరుచూరి రామకృష్ణ, కొల్లిపర శ్రీనివాస్, పొట్లూరి సీతారాం ప్రసాద్, కొత్తపల్లి రాజేశ్వరరావు, కొల్లి శంకర్రావు, కామినేని తేజ కృష్ణ కుమార్, కామినేని శ్రీలక్ష్మి, కొల్లి శివలీల తదితరులు పాల్గొన్నారు

## నాల్గో రోజు మోకాళ్ళ పై హెల్త్ వాలంటిర్లు నిరసన



**సీతంపేట/పార్వతీపురం జూలై 24(ఎల్లో సింగం)**
గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో, వసతి గృహాల్లో ఏ ఎన్ ఎమ్ లను గతంలో పనిచేసిన ఆదివాసీ ఆరోగ్యం సిబ్బంది నియమించాలని కోరుతూ పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరుగుతున్న "నిరసన దీక్షలు "నాల్గో రోజు గురువారం కొనసాగింది. "మోకాళ్ళ పై "నిలబడి నిరసన వ్యక్తం చేసారు.గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పాలక రంజిత్ కుమార్, తాడంగి గణేష్, చందు, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు పల్ల సురేష్, గిరిజన అభ్యుదయ సంఘం నాయకులు ఆరిక చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల ప్రాణాలు కాపాడాల్సిన భాద్యత ప్రభుత్వం పై ఉందని అన్నారు.ఏకలవ్య, ఏపీ రెసిడెసియల్, కే జీ బీ వీ, జ్యోతి రావు పూలే లాంటి పాఠశాలల్లో ఏ ఎన్ ఎమ్ లను నియమిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో, గిరిజన వసతి గృహాల్లో ఏ ఎన్ ఎమ్ లను ఎందుకు నియమించడం లేదని ప్రశ్నించారు.గిరిజన మంత్రి మొదటి సంతకానికి విలువిచ్చి తక్షణమే ఏ ఎన్ ఎమ్ లను నియమించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను డిమాండ్ చేసారు.ఈకార్యక్రమంలో హెల్త్ వాలంటిర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రతీ గడపకూ సంక్షేమ ఫలాలు



మోపిదేవి :జులై 24::ఎల్లో సింగం న్యూస్
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రతీ గడపకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు. . మోపిదేవి మండల పరిధిలోని కొక్కిలిగడ్డ కొత్తపాలెం గ్రామంలోమండలతెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గురువారం జరిగింది.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ఆగష్టు 15 వ తేదీ నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించనుందని, ఇప్పటికే తల్లికి వందనం కార్యక్రమం ద్వారా ప్రతీ కుటుంబానికి ప్రభుత్వ సాయం చేసిందని పిల్లలు చదువుకునేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నడకుదుటి జనార్దన్ రావుమండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నడకుదుటి జనార్దన్ రావు తెలుగు యువత నాయకులు రావి రత్నగిరి గ్రామ సర్పంచ్ కొక్కిలీగడ్డ మాధవి మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు చందన రంగారావు తెలుగుదేశం పార్టీ నాయకులు పడమటి తెలుగుదేశం పార్టీ నాయకులు పడమటి వెంకటేశ్వరరావు బల్ల సీతారామ ప్రసాద్ ,ఉప్పల వెంకటేశ్వరరావు, కొలుసు శివ రాజేష్, కనకయ్య తెలుగుదేశం పార్టీ నాయ కు లు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లుగా కూటమి పాలన

## పాగోలులో సుపరిపాలనకు తొలి ఏడాది

చల్లపల్లి :జులై 24::ఎల్లో సింగం న్యూస్

చల్లపల్లి : కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లుగా పరిపాలన సాగిస్తూ ప్రజా మన్ననలు పొందుతోందని చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, జిల్లా తెలుగుమహిళా కార్యదర్శి పైడిపాముల కృష్ణకుమారిలు అన్నారు. సుపరిపాలనకు తొలిఏడాది కార్యక్రమం గురువారం చల్లపల్లి మండల పరిధిలోని పాగోలు గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా నేతలు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందించి ప్రభుత్వ పనితీరును తెలుసుకున్నారు. ఒకేసారి ఫించన్ పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాలను అమలుచేసిన ప్రభుత్వం ఆగస్టు 15వ తేదీ నుంచీ మహిళలకు ఉచిత బస్సుప్రయాణం కల్పించనుందని నేతలు తెలి పారు. సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధికి పెద్దపీట వేస్తూ విధ్వంసం నుంచీ అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నట్లు చెప్పారు. రాజధాని నిర్మాణం, యువతకు ఉద్యోగాల కల్పన, పీ-4 కార్యక్రమం ద్వారా పేదరిక నిర్మూలన తదితర ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలను ప్రజలకు తెలియచేశారు.కార్యక్రమంలో క్లస్టర్ ఇన్ఛార్జిలు మల్లంపల్లి శివరామకృష్ణ, మోర్ల శివ, నేతలు షేక్ నబీఘోర్, కనుమూరి వెంకటేశ్వరరావు, కోట సత్యనారాయణ, పరుచూరి రమణ,



పైడిపాముల రాజేంద్ర, పఠాన్ జిలానీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి జయంతి వేడుకలు కార్యక్రమం

## ఘనంగా నిర్వహించిన శ్రీరామ్ చినబాబు





మదనపల్లి జూలై 24/ఎల్లో సింగం

మదనపల్లి పట్టణంలో ఈరోజు శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి జయంతి సందర్భంగా చౌడేశ్వరి దేవి ఆలయంలో ఘనంగా పూజలు , అన్నదాన కార్యక్రమం, ఉచిత మెడికల్ క్యాంపు, రక్తదాన శిబిర కార్యక్రమంలో ఉచిత మెడికల్ క్యాంపు, రక్తదాన శిబిర కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు పార్లమెంట్ జనరల్ సెక్రటరీ దొరస్వామి నాయుడు.ఈ మహోత్సవ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షులు పురాణం చంద్రశేఖర్, కోశాధికారి రాంశెట్టి రత్నమయ్య, సెక్రటరీ బండి పవన్ కుమార్, గుండ్లపల్లి యోగేశ్వర్ బాబు, మోడెం సిద్ధప్ప, మోడెం నీలకంఠ, భువనేశ్వరి సత్య, బండి నాగరాజు, ఉప్పు రామచంద్ర, గుధిటి చంద్రబాబు, లక్ష్మి నారాయణ, లోకేష్, ప్రభాకర,యూత్ కమిటీ ఉప్పు శ్రీనివాసులు, శంకారపు నర్సింహులు, జగదీష్, మోడెం శివకుమార్, శ్రీకాంత్, మరియు తోగట వీర క్షత్రియ సంఘం సభ్యులు పాల్గొనడం జరిగింది

## ఖాళీలు ఉన్న పాఠశాలలో ప్రతిభ ఆధారంగా సీట్లు

విజయవాడ, ఎల్లో సింగం న్యూస్

డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి మరియు ఇంటర్మీడియట్ లో ఇంకనూ మిగిలివున్న సీట్లకు ప్రవేశ ప్రరీక్ష రాసి సీట్లు పొందనివారు మరియు ప్రవేశ ప్రరీక్ష రాయని విధ్యార్ధిని విద్యార్థులు సీట్లు ఖాళీగా వున్న మోటూరు, బల్లిపర్రు, రుద్రవరం, పామర్రు, తిరువూరు, కృష్ణ రావు పాలెం పాఠశాలలో దరఖాస్తు చేసుకొనవలసినదిగా ఉమ్మడి జిల్లాల సమన్వయ అధికారి ఏ.మురళి కృష్ణ ఒక ప్రకటన లో తెలియజేశారు ఈ అవకాశాన్ని విధ్యార్ధిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరు అని తెలియజేశారు. సీట్లు పరిమితం మరియు 5 వ లేదా ఇంటర్ ప్రవేశ పరీక్ష రాయని విద్యార్థుల కు ఖాళీలు ఉన్న పాఠశాలలో ప్రతిభ ఆధారంగా సీట్లు కేటాయించబడును.

## బాలల హక్కుల పరిరక్షణ పై సమీక్ష




తిరుపతి,ఎల్లో సింగం న్యూస్

బాల బాలికల కోసం ఏర్పాటు చేసిన హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలనీ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బి పద్మావతి తెలిపారు.. గురువారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరము నందు ఏర్పాటుచేసిన బాలల హక్కుల పరిరక్షణ పై రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బి పద్మావతి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మాట్లాడుతూ.. కమిషన్ మరియు అన్ని శాఖలు కలిసి బాల బాలికల కోసం ఏర్పాటు చేసిన చట్టాలన్నీ సక్రమంగా అమలుపరిచే బాధ్యత అందరిదీ అని తెలిపారు. ప్రతి ఒక్కరు బాల బాలికల కోసం చేసిన చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అన్ని రెసిడెన్షియల్ మరియు హాస్టల్లో జాతీయ బాలల హక్కుల కమిషన్ వారి సూచనలు తప్పక పాటించాలని తెలిపారు. ప్రతి ఒక్కరు బాల బాలికల కోసం చేసిన చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అన్ని రెసిడెన్షియల్ మరియు బాల్యవివాహాలు మరియు టీనేజ్ ప్రెగ్నెన్సీ మీద దృష్టి సారించి జిల్లాలో వీటి నియంత్రణకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి వసంతబాయి , డిఎంహెచ్ఓ బాలకృష్ణ నాయక్, డిఎస్పి శ్రీలత సాంఘిక సంక్షేమ శాఖ అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి భరత్ కుమార్ రెడ్డి, సి డి పి ఓ లు తదితరులు, పాల్గొన్నారు

# సైబర్ నేరాలు అరికట్టడంతో ఏపీటీఎస్ నూతన సాంకేతికతను అందిస్తుంది

**-సైబర్ మోసాలపై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులు**

**-సైబర్ సెక్యూరిటీ లో శిక్షణ పూర్తి చేస్తే ఐటీ రంగంలో అనేక అవకాశాలు**

**-రాష్ట్రంలో టెక్నాలజీ సర్వీసులను ప్రజలకు మరింత చేరువ చేస్తాం**

**-మన్నవ మోహన కృష్ణ, చైర్మన్, ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్**



విజయవాడ, ఎల్లో సింగం న్యూస్

సైబర్ నేరగాళ్ల నుంచి ప్రజలను రక్షించేందుకు ఏపీటీఎస్ ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సులు నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ తెలిపారు. గురువారం విజయవాడ ఆర్ అండ్ బీ బిల్డింగ్ లోని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చైర్మన్ మన్నవ మోహన కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో 24 గంటలూ ఐటీ ఇన్ ఫ్రాస్టక్చర్ ను పర్యవేక్షిస్తూ ముందస్తు హెచ్చరికలు అందిస్తూ ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ (ఏపీటీఎస్) కీలక భూమి పోషిస్తుందన్నారు. సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాష్ట్రవ్యాప్తంగా సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. దీనివల్ల సైబర్ నేరాలకు నేరగాళ్లు ఏ విధంగా నేరాలకు పాల్పడుతున్నారు అనే విషయాలతోపాటు మోసపోయిన అనంతరం ఎలా ఫిర్యాదు చేయాలి అనే విషయాలపై అవగాహన సదస్సుల్లో తెలియజేస్తామన్నారు. ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోయాయని సాంకేతికత ద్వారా వీటిని అరికట్ట వలసిన అవసరం ఉందన్నారు. సైబర్ సెక్యూరిటీ రంగంపై ఆసక్తి ఉన్న గ్రాడ్యుయేషన్ పూర్తి అయిన విద్యార్థులు మరియు ఐటీ నిపుణులకు శిక్షణ కోసం రాష్ట్రస్థాయి సైబర్ సెక్యూరిటీ హ్యాకథాన్ (%నూజఖూూనూచీ% 2025) ను నిర్వహించడం జరిగిందని, అందులో ఎంపికైన వారికి ఆరు నెలలపాటు సైబర్ సెక్యూరిటీ లో శిక్షణ ఇచ్చామని, శిక్షణా కాలంలో నెలకు రూ. 10 వేల స్టయ్ ఫండ్ అందించామన్నారు. అనంతరం ఇంటర్న్ షిప్ పూర్తిచేసిన 30 మందికి సర్టిఫికెట్స్ ను అందించామన్నారు. సైబర్ సెక్యూరిటీ లో నిపుణులుగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి దేశ, విదేశాల్లో అనేక ఐటీ కంపెనీల్లో అవకాశాలున్నాయన్నారు. సైబర్ నేరగాళ్లు డేటాను దొంగిలించటం, బెట్టింగ్ యాప్ ల ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించి దోచుకుంటు న్నారని అంతేకాకుండా వ్యాపార సంస్థల వ్యాపారాలపై దాడులు చేసి వారిన ఆర్ధికంగా నష్టం కలిగిస్తున్నా రన్నారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సినీ ప్రముఖులతో పలు మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు సైబర్ మోసాలపై చర్యలకు ఆదేశించారన్నారు. 2013 లో సైబర్ సెక్యూరిటీపై కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకొచ్చిందని ఆ చట్టానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా 2017 లో సైబర్ సెక్యూరిటీ పాలసీని తీసుకొచ్చిందని దానికి ఏపీటీఎస్ నోడల్ ఏజెన్సీగా పనిచేస్తుందన్నారు. సైబర్ సెక్యూరిటీ లో నిపుణులుగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి దేశ, విదేశాల్లో అనేక ఐటీ కంపెనీల్లో అవకాశాలున్నాయన్నారు. సైబర్ నేరగాళ్లు డేటాను దొంగిలించటం, బెట్టింగ్ యాప్ ల ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించి దోచుకుంటున్నారని అంతేకాకుండా వ్యాపార సంస్థల వ్యాపారాలపై దాడులు చేసి వారిన ఆర్ధికంగా నష్టం కలిగిస్తున్నారన్నారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సినీ ప్రముఖులతో పలు మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు సైబర్ మోసాలపై చర్యలకు ఆదేశించా రన్నారు. సైబర్ నేరగాళ్లు డేటాను దొంగిలించటం, బెట్టింగ్ యాప్ ల ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించి దోచుకుంటున్నారని అంతేకాకుండా వ్యాపార సంస్థల వ్యాపారాలపై దాడులు చేసి వారిన ఆర్ధికంగా నష్టం కలిగిస్తున్నారన్నారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సినీ ప్రముఖులతో పలు మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయిస్తున్నా మన్నారు.2013 లో సైబర్ సెక్యూరిటీపై కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకొచ్చిందని ఆ చట్టానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా 2017 లో సైబర్ సెక్యూరిటీ పాలసీని తీసుకొచ్చిందని దానికి ఏపీటీఎస్ నోడల్ ఏజెన్సీగా పనిచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2018 లో ఏపీ సైబర్ సెక్యూరిటీ ఆపరేషనల్ సెంటర్ (%ఋూజూూజ%) ను ఏర్పాటు చేశారన్నారు. ఈ సంస్థ ప్రభుత్వ విభాగాలకు సైబర్ సెక్యూరిటీ ముప్పు రాకుండా నిరంతరం పర్యవేక్షించే ప్రత్యేక కేంద్రమన్నారు. ఏపీటీఎస్ తన సైబర్ సెక్యూరిటీ ఆడిట్ సేవలను ప్రభుత్వ సెక్టార్ లోనే కాకుండా ప్రైవేట్ సెక్టార్ లోకి కూడా విస్తరించాలని అంతేకాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాలకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. తద్వారా ఏపీకి సైబర్ సెక్యూరిటీ ఆడిటింగ్ మీద వచ్చే ఆదాయం గణనీయంగా పెరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ను సెక్యూర్డ్ డిజిటల్ ఫ్యూచర్ గా నిర్మించడానికి యువతను నడిపించే లక్ష్యంగా ఏపీటీఎస్ పనిచేస్తుందని చైర్మన్ మన్నవ మోహన కృష్ణ తెలియజేశారు.

# పీ4 కార్యక్రమంపై గ్రామసభ సమావేశం

గుంటూరు, ఎల్లో సింగం న్యూస్

సమాజంలో పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం, దాతలతో పాటు ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యం అని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించారని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ తెలిపారు.గురువారం చేబ్రోలు మండలంలోని నారా కోడూరు గ్రామంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా తో కలసి ప్రభుత్వం, దాతలు, ప్రజలు భాగస్వామ్యం (పీ4) కార్యక్రమంపై నిర్వహించిన గ్రామసభ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ 2047 నాటికి విజన్ స్వర్ణాంధ్ర సాధన కోసం నిర్దేశించిన పది లక్ష్యాల్లో భాగంగా పేదరికం నిర్మూలనకు సమాజంలోని ఉన్నత స్థాయిలోని వ్యక్తులు మార్గదర్శులుగా, అట్టడుగున ఉన్న కుటుంబాలను బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దటానికి అవసరమైన సహాయం అందించే కార్యక్రమే పీ4 అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పీ4 కార్యక్రమాన్ని ఉగాది రోజున అమరావతిలో ప్రారంభించారని, అదే రోజు మేఘా కంపెనీ కృష్ణ జిల్లాలోని వారి స్వంత గ్రామాన్ని దత్తత తీసుకోవటం జరిగిందన్నారు. అదే విధంగా తాడికొండ పొన్నూరులో జరిగిన కార్యక్రమంలోను పై డేటా సోల్యూషన్స్, స్పిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు, ఐఎంఏ వైద్యులు దాదాపు 200 కుటుంబాలను దత్తత తీసుకున్నారన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా మార్చి నుంచి ఇంటింటికి సర్వే నిర్వహించి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం సహాయం అవసరమైన బంగారు కుటుంబాలను గుర్తించటం జరిగిందన్నారు, నారా కోడూరు గ్రామంలో ఇప్పటి వరకు 217 బంగారు కుటుంబాలను గుర్తించటం జరిగిందన్నారు. బంగారు కుటుంబాల జాబితాను గ్రామసభలో ప్రదర్శించటం జరిగిందని, దీనిలో అర్హత ఉన్నవారని చేర్పులకు, అనర్హుల తొలగింపులపై గ్రామసభలో చర్చించి అభిప్రాయాలు తెలియచేయాలన్నారు. గ్రామసభలో అమోదించిన బంగారు కుటుంబాల తుదిజాబితాను ఆన్లైన్ నమోదు చేయటం జరుగుతుందని, దీని వలన సహాయం అందించాల్సిన మార్గదర్శులు దత్తత తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. బంగారు కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలపైనా నీడ్ అసెస్మేంట్ సర్వే జరుగుతుందని, వీటి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయటం జరుగుతుందన్నారు, బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే మార్గదర్శులు వారి అవకాశం మేరకు దీర్ఘకాలికి, స్వల్పకాలికంగా ఆర్ధికంగా, ఆర్ధికేతరంగా సహాయం అందించవచ్చన్నారు. బంగారు కుటుంబాల్లో పిల్లలకు విద్యా, ఉన్నత ఉద్యోగాల సాధనపై అవగాహన కల్పించటం, వారి ఆర్ధికాభివృద్ధికి సలహాలు అందించవచ్చన్నారు. సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉన్న ఎన్ఆర్ఐలు, వ్యాపారవేత్తలు, వైద్యులు, ఇంజనీర్లు, కార్పోరేట్ కంపెనీల నిర్వహకులు , ఇతర ఆర్థిక స్తోమత కలిగిన వ్యక్తులు తమ పరిసర ప్రాంతాల్లోని బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా ప్రభుత్వ అధికారులతో పాటు, స్థానిక పెద్దలు సహకారం అందించి పీ4 కార్యక్రమాన్న విజయవంతం చేయాలన్నారు.తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా మాట్లాడుతూ ఉన్నత స్థాయిలో ఉన్నవారు సమాజం పట్ల బాధ్యతతో మార్గదర్శులుగా అట్టడుగున ఉన్న పేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా ఆర్ధికాభివృద్ధి కి సహాయం అందించటమే పీ4 కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్న మార్గదర్శులు ఆర్థికంగా సహాయం అందించటమే కాకుండా వారికి మెంటర్ గాను వారికి అవసరమైన సలహాలు, సూచనలు అందించవచ్చన్నారు.



మార్గదర్శులు వారు ఉన్న రంగాల్లో విజయం సాధించటానికి అవసరమైన మేళుకువలను బంగారు కుటుంబాల్లోని పిల్లలకు తెలియచేసి వారిని ప్రోత్సహించవచ్చన్నారు. పేదరికం నిర్మూలన ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన పీ4 కార్యక్రమం స్పూర్తిని మరింత ముందుకు తీసుకువెళ్ళటానికి సమాజంలోని ఉన్నత స్థానాల్లోని వ్యక్తులు మార్గదర్శులుగా బంగారు కుటుంబాలను దత్తత తీసుకోని సహాయం అందించాలన్నారు.గ్రామ సభ అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా గుండవరం, మంచాల గ్రామంలో సచివాలయ ఉద్యోగులతో కలసి బంగారు కుటుంబాల ఇంటికి వెళ్ళి నీడ్ అసెస్మేంట్ సర్వేను నిర్వహించారు. బంగారు కుటుంబాల సభ్యుల వివరాలను, వారికి కావాల్సిన సహాయాలను జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ తెలుసుకొని నీడ్ అసెస్మేంట్ సర్వే యాప్ లో స్వయంగా నమోదు చేశారు. ఈ సంధర్భంగా మంచాల గ్రామంలోని పలువురు రైతులు ఎరువులు రైతుసేవాకేంద్రంలో ద్వారా సరఫరా చేయాలని, గ్రామస్థులు గ్రామంలో పక్కా డ్రైయిన్లు నిర్మించాలని, పారిశుధ్యం పనులు సక్రమంగా నిర్వహించాని జిల్లా కలెక్టర్ కు తెలిపారు. వీటిపై జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ స్పందిస్తూ మంచాల రైతు సేవా కేంద్రంకు అవసరమైన ఎరువుల సరఫరా కోసం చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారిని ఫోన్ లో ఆదేశించారు. అదేవిధంగా గ్రామంలో డ్రైయిన్ లలో మురుగునీరు నిల్వ కుండా శుభ్రపరచాలని, దోమలు వ్యాప్తి చెందకుండా ప్రతిరోజు రాత్రి ఫాగింగ్ చేయాలని, లార్వాల నిర్మూలను చర్యలు తీసుకోవాలని పంచాయితీ సెక్రటరీని ఆదేశించారు. గ్రామంలో యుద్ధప్రాతిపదికన రెండు రోజుల్లో పూర్తి స్థాయిలో డ్రైయిన్లు శుభ్రపరచాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ వి జ్యోతి బసు, సీపీఓ శేషశ్రీ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మీ, చేబ్రోలు మండల ప్రత్యేక అధికారి భూగర్భజలవనరుల శాఖ ఉప సంచాలకులు వందనం, ఎంపీడీవో ఊహా రాణి, తహాశీల్దారు శ్రీనివాస వర్మ, వార్డు మెంబరు సాంబశివరావు, గ్రామ పెద్దలు, బంగారు కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

# లక్ష్యాల సాధనకు బంగారు బాటలు వేసుకోండి

- ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోండి
- నాణ్యమైన విద్యతో పాటు సరైన నడవడికా ముఖ్యమే
- డ్రగ్స్ దుష్పరిణామాలు, సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పిస్తున్నాం
-ప్రతి పాఠశాలల్లోనూ కెరీర్ కౌన్సెలింగ్ తరగతుల నిర్వహణ
-జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ, ఎల్లో సింగం న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు, మధ్యాహ్న భోజనం పరంగా మెరుగైన మార్పులు చేయడంతో ప్రవేశాలు పెరిగాయని, వీటిని సద్వినియోగం చేసుకొని కెరీర్ పరంగా నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు బంగారు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ విద్యార్థులకు సూచించారు.

విజయవాడ కృష్ణలంకలోని అమరజీవి పొట్టి శ్రీరాములు నగరపాలక సంస్థ ఉన్నతపాఠశాలను కలెక్టర్ లక్ష్మీశ గురువారం మధ్యాహ్న భోజన సమయంలో ఆకస్మిక తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఆహారాన్ని అందిస్తున్నారా.. లేదా? ఆహారం నాణ్యత ఎలా ఎంది? వంటి విషయాలను పరిశీలించారు. చిన్నారులతో మాట్లాడి భోజనం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో 370 మంది విద్యార్థులుండగా అందరూ పాఠశాలలోనే మధ్యాహ్న భోజనం చేస్తున్నట్లు తెలుసుకొని ఆనందం వ్యక్తం చేశారు. సన్నబియ్యంతో పోషక విలువలతో కూడిన భోజనం చాలా బాగుంటుందోని, తామంతా ఇక్కడే తింటున్నామని చిన్నారులు చెప్పారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ కెరీర్ పరంగా నిర్దేశించుకున్న లక్ష్యాలు ఏమిటో అడిగి తెలుసుకున్నారు. బాగా చదవడంతో పాటు సరైన ప్రవర్తన కూడా ముఖ్యమని.. ఇవి రెండూ ఉన్నప్పుడే జీవితంలో ఉన్నతంగా ఎదగడానికి అవకాశ ముంటుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పాఠశాల వ్యవస్థ బాగా మెరుగుపడిందని.. పిల్లలు, తల్లిదండ్రుల్లో విశ్వాసం పెరిగిందన్నారు. చిన్నారులను అన్ని విధాలా సరైన దారిలో నడిపించే లక్ష్యంతో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మెగా పీటీఎం నిర్వహించిందని.. ఇందులో భాగంగా నిర్వహించిన గ్రీన్ పాస్‌పోర్ట్, తల్లికి వందనం వంటి వినూత్న కార్యక్రమాలు కూడా విజయవంతమయ్యాయన్నారు. చిన్నప్పటి నుంచే విలువలు పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు సరైన దిశగా వెళ్లేలా ప్రోత్సహించడం జరుగుతోందని.. మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, సైబర్ నేరాలుపైనా అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో కెరీర్ కౌన్సెలింగ్ తరగతులు నిర్వహించేందుకు చొరవ తీసుకోవడం జరుగుతోందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.కలెక్టర్ లక్ష్మీశ వెంట పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం.నరసింహాచార్యులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

# నిత్యావసరాల ధరలపై పటిష్ట పర్యవేక్షణ కీలకం..

**-సమిష్టి కృషితో సామాన్య ప్రజల ప్రయోజనాలు కాపాడుదాం..**

**-జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ**

విజయవాడ, ఎల్లో సింగం న్యూస్



వినియోగదారుల ప్రయోజనాలకు భరోసా కల్పించేలా నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలపై పటిష్ట పర్యవేక్షణ అవసరమని, బ్లాక్ మార్కెట్ వంటి చర్యలకు పాల్పడకుండా గట్టి నిఘా ఉంచాలని జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ అధికారులను ఆదేశించారు. నగరంలోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో గురువారం జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ అధ్యక్షతన జిల్లాస్థాయి ధరల పర్యవేక్షణ, నియంత్రణ కమిటీ సమావేశం నిర్వహించారు. పౌర సరఫరాలు, మార్కెటింగ్, వ్యవసాయం, ఉద్యాన తదితర శాఖల అధికారులతో పాటు వ్యాపార, వాణిజ్య సంఘాల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. కూరగాయల ధరల్లో వ్యత్యాసాలు, నగరంలోని, హెూల్‌సేల్ కూరగాయల మార్కెట్, కాళేశ్వరరావు రిటైల్ మార్కెట్ల పరిస్థితులకు అనుగుణంగా విజయవాడ రైతుబజార్లలో నిర్ణయించిన ధరలు, బియ్యం, కందిపప్పు, పామాయిల్ తదితర నిత్యావసర సరుకుల ధరల్లో మార్పుల పై సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సామాన్య ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నిత్యావసర, వ్యవసాయ, ఇతర వస్తువుల ఉత్పత్తి ధోరణులు, ప్రస్తుత ధరలు, భవిష్యత్తు ధరలపై అంచనాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు విశ్లేషించి ధరలు నియంత్రణకు ఏద్కైనా వస్తువు ధర ఒక్కసారిగా పెరిగితే యుద్ధప్రాతిపదికన స్పందించి, వినియోగదారులకు ఇబ్బంది లేకుండా మార్కెటింగ్ జోక్యంతో ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం నిత్యావస సరుకుల ధరలు స్థిరంగా ఉన్నాయని, అయితే పచ్చి శనగపప్పు ధర విషయంలో కొద్దిగా పెరిగినట్లు గమనించి దాల్ మిల్లర్లు, వర్తకులకు ధర తగ్గింపు పై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పచ్చి శనగపప్పుకు ప్రత్యామ్నాయంగా బఠానీలను కూడా వినియోగించవచ్చునని తెలియజేయాలన్నారు. సమావేశంలో డీఎస్‌వో ఎ.పాపారావు, జిల్లా అగ్రిట్రేడ్ అండ్ మార్కెటింగ్ అధికారి బి. రాజాబాబు, జిల్లా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, రైసు మిల్లర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ ఉధ్యాన శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బీసీ హాస్టళ్లలో క్రీడలకు ప్రోత్సాహం

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత





అమరావతి :

క్రీడల్లో బీసీ హాస్టళ్ల విద్యార్థులు రాణించేలా ప్రణాళికలు రూపొందించామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. హాస్టళ్లలో క్రీడా వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను శాప్ చైర్మన్ రవినాయుడు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీ హాస్టళ్లలో క్రీడా వసతుల కల్పనపై ఇరువురు చర్చించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు. తల్లిదండ్రులకు, ఇంటికి దూరంగా ఉండే విద్యార్థులకు క్రీడలు ఎంతో ఉపశమనం కలిగిస్తూ మానసిక ఒత్తిడిని దూరం చేస్తాయన్నారు. అదే సమయంలో క్రీడల్లో సత్తా చాటే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో, బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లో క్రీడలకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఇప్పటికే స్పోర్ట్స్ కిట్లు విరివిగా అందజేస్తూ, మండల, జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఎందరో విద్యార్థులు పలు క్రీడల్లో సత్తా చాటుతున్నారన్నారు. టెన్త్, ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమఎందరో విద్యార్థులు పలు క్రీడల్లో సత్తా చాటుతున్నారన్నారు. టెన్త్, ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ, క్రీడల్లోనూ రాణిస్తున్నారన్నారు. బీసీ హాస్టళ్ల విద్యార్థులకు శాప్ కూడా సహకారమందిస్తే, దేశం గర్వించే క్రీడాకారులను అందించే అవకాశం కలుగుతుందన్నారు. ఇండోర్, అవుట్ డోర్ స్పోర్ట్స్ కిట్లు అందజేయాలన్నారు. శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ, క్రీడల్లో రాణించే బీసీ హాస్టల్ విద్యార్థులకు శాప్ తరఫున అండగా నిలుస్తామన్నారు. బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లల్లో క్రీడల అభివృద్ధికి తమవంతు సాయమందిస్తామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, డైరెక్టర్ చంద్రశేఖర్ రాజు, ఎంజేపీ స్కూల్స్ కార్యదర్శి మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంకోసం పరిటాల శ్రీరామ్ సరికొత్త ప్రయత్నం

**-మీ సమస్య-మా బాధ్యత అనే కార్యక్రమానికి శ్రీకారం**

**-నేటి నుంచి పట్టణంలో సచివాలయాల పరిధిలో గ్రీవెన్స్**

**-ఆ రోజు ఓట్లు అడిగాం-ఈరోజు వారి సమస్యలు తీర్చే బాధ్యత మాదే**

**-ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీరామ్ విజ్ఞప్తి**



ప్రజా సమస్యల పరిష్కారం కోసం ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కూటమి ప్రభుత్వ పాలన ఏడాది పూర్తైన సందర్భంగా సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమం ధర్మవరం నియోజకవర్గంలో విజయవంతంగా సాగుతోంది. ఇప్పటికే జిల్లాలో ధర్మవరం అగ్ర స్థానంలో ఉంది. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి పలు రకాల సమస్యలు శ్రీరామ్ తో పాటు టీడీపీ నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో వీటి పరిష్కారానికి ప్రత్యేకంగా గ్రీవెన్స్ నిర్వహించాలని శ్రీరామ్ నిర్ణయం తీసుకున్నారు. ప్రతి సచివాలయం పరిధిలో గ్రీవెన్స్ కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మున్సిపల్, విద్యుత్ తో పాటు పలు విభాగాల అధికారులను కూడా భాగస్వామ్యం చేయనున్నట్టు చెప్పారు. మొదట ధర్మవరం నియోజరవర్గంలో ప్రతి రోజు నాలుగు సచివాలయాల పరిధిలో గ్రీవెన్స్ నిర్వహించ నున్నా రు. అన్ని చోట్ల శ్రీరామ్ స్వయంగా పాల్గొనబో తున్నా రు. ముందుగా శుక్రవారం రోజు 7, 8వ వార్డులలో ప్రారంభించనున్నారు. పట్టణంలోని శివానగర్ లో ఉన్న శివాలయంలో శ్రీరామ్ ప్రత్యేక పూజలు నిర్వహించి.. ఏడు కొళాయిల పార్కు వద్ద ప్రజల నుండి అర్జీలు స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమాన్ని ధర్మవరం పట్టణంతో పాటు మిగిలిన నాలుగు మండలాల్లో కూడా నిర్వహించబోతున్నారు. ఇందుకు సంబంధించి రూరల్ మండల నాయకులతో శ్రీరామ్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఆ రోజు మనం ప్రతి ఇంటికీ వెళ్లి ఓట్లు అడిగామని.. ఈ రోజు ప్రజల సమస్యలు తీర్చాల్సిన బాధ్యత కూడా మనపై ఉందని ఈ సందర్భంగా నాయకులకు సూచించారు. మన పరిధిలో పరిష్కారమయ్యే సమస్యలను కూడా మనం పట్టించుకోకపోతే ప్రజలు ఇబ్బందులు పడుతారన్నారు. మనం ఏ సచివాలయం పరిధిలో గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామన్నది ముందే ఆటోల ద్వారా చాటింపులు వేయించి.. వీలైనంత ఎక్కువ మంది నుంచి అర్జీలు స్వీకరించాలన్నారు. రాష్ట్ర స్థాయిలో తీసుకోవాల్సిన నిర్ణయాలు పక్కన పెట్టి.. మన నియోజకవర్గంలో మనం ఎంత వరకు వీరి సమస్యలు తీర్చగలమన్నది చూడాలన్నారు. ఇది ప్రజలకు, మనకు మధ్య బంధాన్ని మరింత పెంచుతుందని శ్రీరామ్ అన్నారు. ప్రతి ఒక్క



నాయకుడు, కార్యకర్త ఇందులో భాగస్వామ్యులు కావాలని.. ప్రజల సమస్యల పరిష్కారంలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రజలు కూడా దీనిని సద్వినియోగం చేసుకుని.. మీ సమస్యలకు పరిష్కారం పొందాలని విజ్ఞప్తి చేశారు...

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in